



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 4 జనవరి 2026 4 పేజీలు








# ఇక పురపాలక పోరు..
# పార్టీలకు అగ్నిపరీక్ష

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు పురపాలక ఎన్నికల దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఓటర్ జాబితాల సవరణపై కసరత్తు ప్రారంభమవడం ద్వారా ఎన్నికల వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. దాదాపు ఏడాది కాలంగా ఎన్నికలు లేకుండా కొనసాగుతున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రాజకీయ చైతన్యం తిరిగి పుంజుకుంటోంది. పురపాలక ఎన్నికలు స్థానిక రాజకీయాలకే కాదు, రాష్ట్ర రాజకీయాలకు కూడా దిశానిర్దేశకంగా నిలవనున్నాయి. మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్ పీఠాల కోసం ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే వ్యూహాత్మక కసరత్తు ప్రారంభించాయి. టికెట్ల ఎంపిక, కులసమీకరణలు, స్థానిక నాయకత్వంపై దృష్టి పెట్టడం మొదలైంది.



- గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం పట్టణ రాజకీయాల్లో పెరిగిన వేడి
- ఓటర్ జాబితాల సవరణతో మొదలైన ఎన్నికల కసరత్తు
- ఏడాది తర్వాత ఎన్నికల బరిలోకి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు
- మున్సిపల్ చైర్మన్, మేయర్ పీఠాలపై పార్టీల ఫోకస్
- అధికార పార్టీ కాంగ్రెస్‌కు పాలనపై ప్రజాభిప్రాయం పరీక్ష
- పట్టణాల్లో పట్టు సాధించేందుకు బీజేపీ వ్యూహాలు
- ప్రజామద్దతు నిరూపించుకోవాలని బిఆర్ఎస్ ప్రయత్నం
- ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మకంగా మారిన పురపాలక పోరు
- స్థానిక సమస్యలే ఓటర్ల తీర్పుకు కీలకం
- ప్రధాన పార్టీలకు అగ్నిపరీక్షగా మారిన పురపాలక ఎన్నికలు

## భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే
### - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి జన్మదినోత్సవం వేడుకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి ఫూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి ఫూలే మహిళా విద్యకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం మహిళలకు ఆదర్శమని తెలిపారు. సావిత్రి బాయి ఫూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందరేగా పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో deo రాజు, జిల్లా అధికారులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయ పరిసరాలను
## పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఐడిఓసి ప్రాంగణాన్ని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఐడిఓసి ఆవరణలో పారిశుధ్య తనిఖీ నిమిత్తం సందర్శించారు. ఈ సందరేగా సందర్శకుల పార్కింగ్ స్థలం, ప్రధాన ద్వారం, ప్రధాన ఉద్యానవనం తదితర ప్రాంతాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, చెత్త నిర్వహణ, పచ్చదనం సంరక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ ఆవరణ శుభ్రమైన వాతావరణం ఉండేలా రోజువారీ పారిశుధ్య చర్యలు క్రమ బద్ధంగా చేపట్టాలని, నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఐ డి ఓ సి పరిసరాలను ఆదర్శంగా నిలపాలని జిల్లా పాలనాధికారి సూచించారు. ఈ సందరేగా అక్కడక్కడ ఖాళీగా ఉన్న స్థలాన్ని గమనించి, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని, వాటి సంరక్షణను ప్రతీ రోజూ పర్యవేక్షించాలని, ఎక్కడా కూడా అపరిశుభ్రంగా ఉండకూడదని, చెత్త చెదారం వెంట వెంటనే తొలగించాలని ఐడిఓసి ప్రాంగణం కలియ తిరుగుతూ ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల పెంపకం పై దిశా నిర్దేశం చేశారు. ఈ తనిఖీ సందరేగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇక పురపాలక పోరు.. పార్టీలకు అగ్నిపరీక్ష

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

**- కాంగ్రెస్‌కు పాలనపై ప్రజాభిప్రాయం పరీక్ష**

అధికార పార్టీ కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో ఏర్పడిన అంచనాలు, పాలనపై అభిప్రాయాన్ని పురపాలక ఎన్నికలు స్పష్టంగా చూపించనున్నాయి. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ తన పట్టు సాధించగలిగితే, రానున్న రాజకీయ పోరాటాలకు అది బలాన్నిస్తుంది.

**- బీజేపీకి పట్టణాల్లో పట్టు పెంచుకునే అవకాశం**

మరోవైపు బీజేపీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ముఖ్యంగా ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో పట్టణ ప్రాంతాల్లో బీజేపీ ప్రభావాన్ని పెంచే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అధికారాన్ని దక్కించుకోవడం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలన్న లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోంది.

**- బిఆర్ఎస్‌కు ప్రజామద్దతు పరీక్ష**

అలాగే బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని తిరిగి పరీక్షించుకునే అవకాశంగా మారనున్నాయి. గత ఎన్నికల్లో ఎదురైన పరిస్థితుల తర్వాత పట్టణ ప్రజల్లో పార్టీకి ఇప్పటికీ మద్దతు ఉందా లేదా అన్నది ఈ పురపాలక ఎన్నికల ఫలితాల ద్వారానే తేలనుంది. అందుకే స్థానిక నేతల పునర్వ్యవస్థీకరణ, కేడర్ బలోపేతంపై పార్టీ దృష్టి సారించింది.

**- ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మక పోరు**

పురపాలక ఎన్నికలు ప్రతి నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. తమ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లపై ఆధిపత్యం సాధించడం ద్వారా రాజకీయ బలం పెంచుకోవాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యేలు రంగంలోకి దిగుతున్నారు. అభ్యర్థుల ఎంపిక, కుల–సామాజిక సమీకరణలు, స్థానిక సమస్యలపై పట్టు ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. మొత్తంగా చూస్తే రానున్న పురపాలక ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీలకు అగ్నిపరీక్షగా మారనున్నాయి. పట్టణ ప్రాంతాల్లో అధికారం దక్కించుకోవడం ద్వారా భవిష్యత్తు రాజకీయాలకు బలమైన పునాది వేసుకోవాలని అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. అందువల్ల ఈ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే కాదు, రాష్ట్ర రాజకీయ సమీకరణాలకు కీలక మలుపు తిప్పే అవకాశముంది.

## సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయురాలకు సన్మానం

**సూర్య రెంజల్**



సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళ ఉపాధ్యాయురాలకు బహుజ సమాజ్ పార్టీ బోధన్ నియోజకవర్గ ఇంచార్జి నీరడి రవి ఘనంగా సన్మానం చేపట్టారు. రెంజల్ మండల కేంద్రంలోని పీఎం ఉన్నత పాఠశాలల మరియు ప్రైమరీ పాఠశాలకు చెందిన మహిళ ఉపాధ్యా యురాలకు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...195 సంవత్స రాల కిందట ఉన్నటువంటి సమాజంలో ఉన్నటు వంటి అసమాన తలను దాటుకొని వారి భర్త ప్రోత్సహంతో మొదట చదివి ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపినటువంటి సావిత్రి బాయి జీవితం ఆదర్శ ప్రాయం అన్నారు. ప్రస్తుత కాలంలో మనకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నటువంటి సందర్భం లో విద్యార్థులందరూ కూడా విద్యను లక్ష్యంగా చేసుకొని మంచి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.భారత రాజ్యాంగం రచించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో, గురువులలో ఒకరు అయినటువంటి మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ఆదర్శప్రాయలని వారు చూపిన బాటలో మనందరం నడవాలని అన్నారు. ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నత స్థాయికి చేరినప్పుడే సావిత్రిబాయి త్యాగాలకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనే యులు, బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివేరు సంతోష్, బిఎస్పి బోధన్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్ దాస్, రెంజల్ మండల అధ్యక్షులు భూమయ్య, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్ నాందేవ్, షార్ఫోద్దీన్, శంకర్, ముత్తయ్య, సుధాకర్, రాకేష్, శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర జూనియర్ కబడ్డీ జట్టు ప్రాబబిల్స్ లోఎంపికైన ఇద్దరు క్రీడాకారులు

**సూర్య ఇందూర్**



గత సంవత్సరం51వ జూనియర్ ఇంటర్ డిస్టిక్ కబడ్డీ ఛాంపియన్షిప్ ఇండోర్ స్టేడియం డి ఎస్ ఏ గ్రౌండ్ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 5 తేదీ నుండి 7 తేదీ వరకు జరిగిన కబడ్డీ క్రీడా పోటీలలో నిజాంబాద్ జిల్లా జట్టులో చక్కని ప్రతిభ కనబరిచిన ఇద్దరు క్రీడాకారులు అనిల్, సురేష్ క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర జట్టు ప్రాబబిల్స్ లో చోటు దక్కింది. అని నిజాంబాద్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అంద్యాల లింగయ్య ,కే. గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇరువురు క్రీడాకారులు ఈనెల 3 నుండి 10 తేదీ వరకు దాదాపుగా 10 రోజుల శిక్షణ శిబిరం ఉంటుందని ఈ శిక్షణ శిబిరంలో 43 మంది క్రీడాకారుల నుండి చక్కని ప్రతిభ కనబరిచిన 14 మంది క్రీడాకారులను ఫైనల్ చేసి రాష్ట్ర జట్టును ఎంపిక చేస్తారని ఎంపికైన క్రీడాకారులు జాతీయ క్రీడలు ఈనెల తేదీ 15 నుండి 18 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోజరిగే, జాతీయ క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ యొక్క ప్రాబబుల్స్ సెలక్షన్ అయిన క్రీడాకారులు ,జె ఎస్ గెలట్ మరియు కాసాని కృష ముదిరాజ్ కబడ్డీ అకాడమీ బాచుపల్లి లో జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొంటారని, తెలిపారు ఇద్దరు క్రీడాకారులకు రాష్ట్ర ప్రాబబుల్స్ లో అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కాశాని వీరేశం మహేందర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంత మంచి అవకాశం దక్కించుకున్న నిజాంబాద్ క్రీడాకారులకు నిజాంబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులు సీనియర్ కబడ్డి క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**సూర్య ఇందూర్**



తెలంగాణ విశ్వవిద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉమెన్స్ సెల్ డైరెక్టర్ బ్రమరాంబిక ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మినీ సెమినార్ హాల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆచార్య కనకయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గురించి ఆమె చేసిన సామాజిక సేవలను, మహిళల అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు ప్రొఫెసర్ విద్యావర్ధిని మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఎనలేని ధైర్యంతో ముందుకు వెళ్లాలని సావిత్రిబాయి పూలే జీవితం మనందరికీ ఆదర్శమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ అరతి. లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న రాణి. ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ చక్రవర్తి. అడ్మిషన్ డైరెక్టర్ వాసం చంద్రశేఖర్. ఆచార్య రాంబాబు. ఉర్దూ విభాగం నుండి మొహమ్మద్ అబ్దుల్ ఖవి. మూసాకురేసి. ఆంగ్ల విభాగం నుండి రమణాచారి. సమత. హిందీ విభాగం నుండి మహమ్మద్ జమీల్ హైమద్. నీలిమ. సంపత్. అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు మహిళ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలియజేశారు

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య- బిక్కనూర్**




రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు రఫీ,ఇర్షాద్, శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలిసి ఉండాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని,తమ తల్లిదండ్రులు హెల్మెట్ ధరించి వాహనాలు నడిపేలా అవగాహన కల్పించాలని, రోడ్డు భద్రత విషయంలో రవాణా శాఖ అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఉపాధ్యాయులు తమ్మల రాజు, విద్యార్థులు పాల్గొన్నారు

## కస్తూర్బా పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య.బీర్కూర్**



కస్తూర్బా పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ధర్మతేజ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళల విద్య కోసం సావిత్రిబాయి ఎంతగానో త్యాగం చేశారని, విద్యని ఆయుధంగా చేసుకుని మహిళల సమానత్వం కోసం పోరాడి ప్రతి మహిళలకు మార్గదర్శకంగా ఉన్నారని, సావిత్రిబాయి పూలే గారి ఆశయాలను కొనసాగిస్తూ విద్యార్థులు ఆమె బాటలో నడవడానికి ప్రయత్నించాలని ఆయన తెలిపారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాలకు ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా శుభాకాంక్షలు తెలియచేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులకు పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రత్యేక అధికారిని గీత, ఉపాధ్యాయ బృందం, బిఆర్ఎస్ నాయకులు శివ, బాలకృష, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిభాపులే,కస్తూర్బా గాంధీ విద్యాలయలలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిభాపులే ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడుతూ సంఘసంస్కర్త సావిత్రి బాయి 1831 జనవరి 3న జన్మించింది.ఆమెకు తొమ్మిదేళ్లకే జ్యోతిరావు పూలేతో వివాహం జరిపి,ఆమెకు తొలి గురువయ్యారు.కుల వివక్షతపై యుద్ధం,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా,వితంతువుల వివాహాల కు ప్రోత్సాహంగా పోరాటం చేసిన మొట్టమొదటి మహిళా వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు.1848లో పుడెలోని “భీడే వాడలో దేశంలోనే మొదటి బాలికల పాఠశాల స్థాపించి, అందరికీ విద్యను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి స్రవంతి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# " చదువుల తల్లి సావిత్రిబాయి పూలే " ఆశయాలను కొనసాగిద్దాం...

## -కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి టౌన్**



భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రలో చెరగని స్థానాన్ని సంపాదించిన సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి లో,చరిత్ర మరియు మహిళా సాధికారత విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సమానత్వం సాధించాలని, పూలే ఆశయాలను దృష్టిలో ఉంచుకొని మహిళా అధ్యాపకులందరూ తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ పేద, అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చక్కటి మార్గదర్శనం చేయాలని, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో ఎదురవుతున్న సవాలను ఎదుర్కోవాలన్న ,ఆర్థిక స్వాలంబన సాధించాలన్న మహిళలకు విద్య అత్యంత ఆవశ్యకతమని ఉదౌటించారు. వక్తలు మాట్లాడుతూ పూలే యొక్క గొప్పదనాన్ని తెలుపుతూ ఒక ఉపాధ్యాయునిగా, సామాజిక సంస్కర్తగా, ఉద్యమకారిణిగా వారు చేసినటువంటి కృషిని కొనియాడారు. తదనంతరం మహిళా అధ్యాపకులందరికీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోర్డినేటర్ డాక్టర్ పి. విశ్వప్రసాద్ ,ఐక్యూఎసి కోఆర్డినేటర్ జయప్రకాష్,మహిళ సాధికారత విభాగం కన్వీనర్ శ్రీమతి శ్రీవల్లి, రసాయన శాస్త్ర అధ్యాపకులు మానస, హిందీ అధ్యాపకులు డాక్టర్ జి. శ్రీనివాసరావు మరియు మహిళా అధ్యాపకులు ఎన్. శ్రీలత, జె. శ్రీలత, తబస్ బేగం,ఏ. శ్రీలత, మీరాబాయి,సరిత, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ' తోట లింగం కు ప్రతిష్టాత్మకమైన పోలీసు సేవా పథకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోనిఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన వాసి కి ప్రతిష'త్మక పోలీసు సేవ పథక ం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తండ్రి తోట పోచయ్య తల్లిసావిత్రి లకు ద్వితీయ పుత్రుడు విద్యార్థి దశనుండే పోలీసు కావాలని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి చివరికి పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించిన ఘనత ఆయనకే దక్కుతుంది. మొదటగా ఎస్ఐగా ఎన్నికై అంచలంచలుగా క్రమశిక్షణతో తన పదవే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ ఉన్న అధికారుల దగ్గర మంచి గుర్తింపు సంపాదించిన తోట లింగం ఏ లింగమూర్తి ,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. గా పోలీస్,అవినీతి నిరోధక శాఖ హైద్రాబాద్ రేంజ్ విభాగంలో విశిష్ట సేవలకు గుర్తింపు గా 2025 సం నికి గాను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవా పథకం ఎంపిక కావడం అభినందనీయం. 2009 బ్యాచ్ ఎస్సై గా అడుగుపెట్టి హైద్రాబాద్ లో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేసి అంచెలంచెలుగా విధి నిర్వహణ లో ఎలాంటి రాగద్వేషాలకు అతీతంగా పని చేసి, ప్రమోషన్ లో భాగం గా సిఐడి సి ఐ గా పని చేసి, ట్రాన్స్ఫర్ లో భాగం గాహైద్రాబాద్ రేంజ్ లో అవినీతి నిరోధక శాఖలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గత సంవత్సరం నుండి పని చేసి అనతి కాలంలో సేవా పథకం పొందడం గర్వనీయం.

## ఇందిరామ్మ చీరాల పంపిణి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామం లో సర్పంచ్ నిరటి రాజ మణి, ఉపసర్పంచ్ కోట అఖిలేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరాల పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో మహిళా సంఘం అధ్యక్షురాలు లలిత, లావణ్య, సుగుణ,మానస, జూలేక.సీసీ లు స్వారుపారణి, వి వో ఏ లు కే భారతి, మంజులత,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నరు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం గుంజీలి గ్రామ అంగ న్వాడీ కేంద్రంలో విద్యా ర్థులకు ఏకరూప దుస్తు లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రచన శ్రీ మాట్లాడు తూ...రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహార లోపాన్ని నివారిం చేందుకు అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు,గర్భిణీలకు పోషకాహారం అందిస్తోంద ని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతులు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపు గోపి, ఉపసర్పంచ్ సుమన్,ఏంఎల్ హెచ్పీ రేణుక,ఏఎన్ఎం రాణి,అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి,ఆశ వర్కర్ సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచారెడ్డి శ్రీకాంత్. నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన పంచారెడ్డి శ్రీకాంత్ కు షాలువా కప్పి సన్మానించారు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఏంఏ. సలీం.అయన మాట్లాడుతూ...నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఏర్పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలిపారు.సమాచార హక్కు చట్టం 2005 అనేది పేద ప్రజలకు ఒక వజ్రాయుధం లాంటిది అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచ రెడ్డి శ్రీకాంత్, కార్యదర్శి వాగ్మారే సుభాష్ కోశాధికారి రాజ్ కుమార్ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులను అందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కాంతపు. గంగాధర్,జిల్లా సలహాదారులు మొహమ్మద్,జిల్లా కార్యదర్శి వాసం. శ్రీధర్,జగిత్యాల కార్యదర్శి సామల గంగాధర్,తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి మాజీ ఏజీపీ ఎన్.లతా రెడ్డి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధులు సునీతా రావు,రషీదా శ్యామల,మహమ్మద్ జానీ భాయ్,జానీ వై శ్రీనివాస్,మెట్పల్లి ప్రతినిధులు లక్ష్మీనారాయణ, భరత్ ప్రభుదాస్, ముసవీర్,ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



చిన్నారులు ఆరు బయటకు వెళ్లకు ండా ఉండేందుకై మరుగు దొడ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ట్లు స్థానిక సర్పంచ్ రెమ్మ భానుచందర్ తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామం లో అంగన్వాడి చిన్నారులకు ప్రభుత్వం నుండి మంజూరైనటువంటి మరుగు దొడ్ల నిర్మాణా నికి భూమి పూజ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహార పదార్థాలను మరియు రికార్డులను సర్పంచ్ పరిశీలించారు. గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలకు మరుగుదొడ్లు మంజూరు అయ్యాయన్నారు. నిర్మాణం కొరకు ఒక్కొక్క అంగన్వాడి కేంద్రానికి 36వేల రూపాయలు చొప్పున నిధులు మంజూర య్యాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ వార్డు సభ్యులు లవన్ కుమార్, ఇస్మాయిల్, గ్రామస్తులు నాగరాజు, లింగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు ఉన్నారు.

## జాతీయ స్థాయికి తాడిబిలోలి విద్యార్థిని ఎంపిక

**సూర్య రెంజల్**



జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిని స్థానిక సర్పంచ్ డాక్టర్ తెలంగాణ శంకర్ ఘనంగా సన్మానించి, అభినందించారు. మండలంలోని తాడిబిలోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బి అక్షయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 లో ఇటీవల కరాటకలో నిర్వహించిన నెట్బల్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థినిని సర్పంచ్ తెలంగాణ శంకర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడ పోటీలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పోటీలలో పాల్గొంటే వారికి తన వంతు సహకారంతో పాటు,గ్రామస్తుల సహకారాన్ని కూడా అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుద్దుస్, పిఈటి కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పేదల సంక్షేమానికి నిదర్శనం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని అన్నారు. మండల కేంద్రంలో నిరు పేదల కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గృహాల మంజూరు జరుగుతోందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఇళ్ల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను దశలవారీగా పూర్తిగా అమలు చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దొబ్బల లావణ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బెసచంద్రన్, ఎన్ఎస్ఐ మండల అధ్యక్షులు జమీల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల భీమయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వాసవి వైస్ గవర్నర్ కు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్ద మల్లా రెడ్డి గ్రామంలో శనివారం వాసవి క్లబ్ ఆధ్వర్యం లో బీబీపేటకు చెందిన వాసవి క్లబ్ వైస్ గవర్నర్ బాసెట్టి నాగేశ్వర్, తాజా మాజీ అధ్యక్ష కోశాధికారులు మురికి శ్రీనివాస్,జుర్రిగల శ్రీనివాస్, తడుపు నూరి నాగభూషణం మరియు రెడ్డిశెట్టి నాగభూషణం లను మర్యాదపూర్వ కంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పెద్ద మల్లారెడ్డి వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లాడి సుదర్శన్ మాట్లాడుతూ క్లబ్ పటిష్టతకు మరియు సేవా కార్యక్రమాలకు సభ్యులందరూ కృషి చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాశెట్టి శ్రీనివాస్, కోశాధికారి రెడిశెట్టి శ్రీనివాస్,సభ్యులు బాలాజీ, ఆంజనేయులు, వెంకట్ రాజు, కాశీనాథం, లింగం, బాలచంద్రం పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**సూర్య రెంజల్**



సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్ అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే ఆశా సాధన కోసం కృషి చేయడమే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు.ఉపాధ్యాయ వృత్తిని సమాజ మార్పునకు శక్తివంతమైన సాధనంగా భావించారు. సామాజిక వ్యతిరేకత, అవమానాలు ఎదురైనా బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్, మయూరి,రాజేశ్వర్, రాములు తదితరులు ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ శిబిరంలో " సైబర్ నేరాలు " "అక్రమ రవాణా "పై " అవగాహన

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డి ఎన్ఎస్ఎస్ 3 యూనిట్ (బాలికలు )విభాగం టేక్రియాల్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం రెండవ రోజు శనివారం కార్యక్ర మాలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు సామాజిక అంశాలు మరియు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ప్రతినిధి రాజేందర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన కల్పించారు, అమాయక యువతు లను ప్రలోభాలు పెట్టి అక్రమ రవాణాకు పాల్పడే ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు,తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని సైబర్ వేధింపులకు గురైతే వెంటనే పోలీసులకు సంప్రదించాలని కోరారు. భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని శిబిరంలో ఘనంగా నిర్వహించారు. మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషిని ఎదుర్కొన్న కష్టాలను వక్తలు కొనియాడారు, పూలేను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధ్యాపకులు హిరణ్మయి,గ్రామ ప్రతినిధులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయని లిఫ్ట్ లు
# ఇబ్బందులు పడుతున్న రోగులు

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి లో లిఫ్ట్ లు పనిచేయక పోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రోగులు పెద్ద సంఖ్యలో జిల్లా ఆసుపత్రికి వస్తుంటారు. ఏడంతస్తుల ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులు వివిధ అంతస్తులకు వెళుతుంటారు. హాస్పిటల్లో రోగుల కోసం ఏర్పాటు చేసిన నాలుగు లిఫ్ట్ లలో కేవలం రెండు మాత్రమే పనిచేస్తున్నాయి. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రో చూసేందుకు నాలుగు లిఫ్ట్ లు ఉన్నా పనిచేసేది మాత్రం రెండే రెండు. వివిధ సమస్యలతో ఆసుపత్రికి వస్తున్న రోగులు రెండు లిఫ్ట్ లలో రద్దీ ఉండటంతో అవస్తలు పడుతున్నారు. రోగులతో పాటు రోగుల అటెండర్ లు లిఫ్ట్ లలోనే వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏడంతస్తుల ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో మెయింటెనెన్సు అస్తవ్యస్తంగా తయారైంది.డాక్టర్ల కోసం ఏర్పాటు చేసిన రెండు లిఫ్ట్ లు మాత్రం సాఫీగా పనిచేస్తున్నాయి. రోగుల కోసం ఉన్న లిఫ్ట్ లు ఎప్పుడు మరమ్మత్తులే. అధికారులు లిఫ్ట్ లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చాలా కాలంగా ఈ సమస్య ఉంది. ఎప్పుడు రెండు లిఫ్ట్ లు మరమ్మత్తులకే పరిమితం అవుతున్నాయి.

## కస్తూర్బా లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


**సూర్య రెంజల్**



సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె స్మృతికి ఘన నివాళులు అర్పించారు. శనివారం రెంజల్ మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి పర్వదిన సందర్భంగా చిత్రపటానికి ప్రిన్సిపల్ శ్యామల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే మన దేశ మొట్టమొదటి మహిళా టీచర్. స్త్రీ విద్య, హక్కుల సాధన కోసం జీవితాంతం కృషిచేశారు. ఉపాధ్యాయ వృత్తిని సమాజ మార్పునకు శక్తివంతమైన సాధనంగా భావించారు. సామాజిక వ్యతిరేకత, అవమానాలు ఎదురైనా బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగారు. నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు శిల్ప,స్వప్న, సావిత్రి,సుజాత, స్వప్న ఉన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ సి ఓ సత్యనాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మహిళల హక్కుల కొరకు సావిత్రిబాయి పూలే ఎంతగానో పోరాడారని ఆయన తెలియజేశారు. అనంతరం ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ శివకుమార్ ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికోసం నూతన సర్పంచ్ లు కృషి చేయాలి

**- మండల ప్రత్యేక అధికారి సురేందర్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



గ్రామాల అభివృద్ధికోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు కృషి చేయాలని ఎల్లారెడ్డి డి ఎల్పీవో , మండల ప్రత్యేక అధికారి సురేందర్ కోరారు. శనివారం నాగిరెడ్డిపేట్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో, మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులతో పరిచయ వేదిక, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక బాధ్యతని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించి అధికారులు, ప్రజా ప్రతినిధుల , గ్రామస్తుల సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఏదైనా సమస్య వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఇన్చార్జి ఎం పి వో ప్రకాష్, వివిధ శాఖల అధికారులు,మండల నూతన సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ అవగాహనతోనే సమాజ మార్పు....

**-క్షేత్ర పర్యటనలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీజీ విద్యార్థులు**


**సూర్య కామారెడ్డి టౌన్**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సోషల్ వర్క్ విద్యార్థులు శనివారం పట్టణంలోని పలు స్వఛ్ఛంద సేవా సంస్థలను సందర్శించారు. సామాజిక అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడంలో భాగంగా ఈ క్షేత్ర పర్యటనను నిర్వహించారు.ముందుగా పట్టణంలోని 'సాధన' స్వఛ్ఛంద సంస్థను సందర్శించి, అక్కడి జిల్లా అధికారిని గిరిజ బాల్య వివాహాల దుష్ప్రభావాలను,బాలల హక్కులను, గిరిజన ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమం ఇన్చార్జి నబి విద్యార్థులకు అక్కడి వసతులను చూపిస్తూ వృద్ధుల సంరక్షణ పద్ధతులను వివరించారు. సమాజంలో వృద్ధుల పట్ల యువత బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు.ఈ పర్యటనలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ పిబి సత్యం పీజీ సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అదే ప్రవీణ్

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలోనీ వినాయక్ నగర్ లో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి బీసీ మహాసభ జిల్లా కన్వీనర్ అదే ప్రవీణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా మన బడుగు బలహీన వర్గాలైన అమ్మాయిలు మరియు స్త్రీలకు విద్య నేర్పించడం కోసం, కష్టపడిన మరియు ఒడిదొడుకులను తట్టుకొని నిలబడిన తీరును గుర్తు చేసుకున్నారు.వారి ఆశయాల సాధన కోసం నిరంతరం పాటు పడతామని తెలంగాణ బీసీ మహాసభ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, గంగస్థాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బెల్లీడిగే. సత్యనారాయణ, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ దారం భూమన్న,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**సూర్య మాక్లూర్**



రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని డీటీవో ఉమామహేశ్వర్ రావు అన్నారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీటీవో జే.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని,ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు సహాయం చేయాలని,అలా సహాయం చేసిన వారికి ప్రభుత్వం రూ.25 వేల ప్రైజ్ మనీ అందిస్తుందని తెలిపారు.అలాగే హెల్మెట్ ఉపయోగాలు,సీటు బెల్ట్ ప్రాధాన్యం,రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లావణ్య,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శృతి,ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్,ఏఎస్ఐ మహేందర్ రావు,రోడ్డు భద్రత జిల్లా మేనేజర్ వర్ష నిహంత్,వైస్ ప్రిన్సిపల్ సుమలత, ఉమెన్స్ ఎంపవర్ సెల్ కోఆర్డినేటర్ ఎం.దీప్తి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సరిత,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రామేశ్వర్ పల్లెలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శనివారం మహిళా ఉపాధ్యాయులకు గ్రామ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ, విద్యార్థులను తీర్చి ధిదుతున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న మహిళా ఉపాధ్యాయులు, ఉమారాణి,శ్వేత,శిరీష లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్,వార్డు మెంబర్లు పనాస రాజు, శశి కుమార్, మన్నే కళ్యాణి రవి, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.